# రామానాయుడుగారి పాటలు

(2వ పేజికొరవ)

ప్రసిద్ధి ప్రచారమూ పొందింది యీ గేయ పంక్తి అనాటి 'రైతుబిడ్డ' చిత్రంలోకూడా ఈ పాట వింటాము.

ఈ పాటల్లో అక్కడక్కడా అధిక మాత్రలు, అక్షర లోపాలు ఉంటాయి. అటువంటివి అందరి అన్ని పాటల్లోనూ సహజమే వాటిని శాస్త్రబద్ధంగా గణిచేదాన్ననుసరించి పాడుకోవాలి.

విందు తిండికి లొంగ వలదన్నా
ఒక పూట తింటె
ముందు ఆకలి తీరు పెట్టన్నా
విందు తిండితో మోసపోయి
మందవ తులకు ఓట్ల నిచ్చి
అందు లోభము చెలిసి వెనుక
కుంద లాభము లేదు-గణమగు
రైతుకే ఓటివ్వ వలెనన్నా.

అనాదేగాదు ఈ నాడుగూడా ఈ పరిస్థితి వుండిదా!

. . .

చిలకమ్మ చిలకవే బంగారు గిలకవే
వంద నెల్ల రామచిలకా...

అనే ధోరణిలో సాగిన యీ చిలకపాటలోని పంక్తులు కొన్ని చూద్దాము. నాయుడుగారి హాస్యధోరణి విస్తరిపోయిందో, ఈ పంక్తుల్లో ఫక్తు గాంభీర్యం చోటుచేసుకొని అన్యాపదేశ ప్రబోధం యిట్లా సాగుతున్నది.

వరుల నీ తోటలో-ఐతి కొల్లగొట్టంగ
వలెకవేమే రామచిలుకా
షోకిన్నాయు వాలిచి ఎగురమనుచున్నారు
ఎట్టి తెగిరెదో రామచిలుకా
నీతల్లి సాక్షంచు వీనె ముడిసేవు
కినోటమ్మట్టిగా చిలుకా
అనుపక్షమ్ములమధ్య యిరికించి ఏనుగాంచి
ఆటించుచున్నారె చిలుకా...

ఇందులో చిలక భారతజాతి, తోట ఆ చిలకకు హక్కుభుక్తమైన సంపద. ఈకలు శక్తిసామర్థ్యాలు, అనుపక్షమ్ములు త్రైష్య ఈ విధమైన సింబాలిజమ్ తో అన్యాపదేశంగా భారతజాతిని మేల్కొల్పడం ఇందులోని పరమార్థం. రామానాయుడుగారు చక్కని కవితాశక్తిగలవారు అనడానికి అటువంటి పంక్తులెన్నో ఉదాహరింపవచ్చు.

. . .

ఇటువంటి కవితావైభవంగల రచనే తుమ్మెదపదము వరొకటున్నది. జాతిని జాగృతంచేసే పాట ఇది

రావెరావే నల్లతుమ్మెదా
ఇంక రాపేల జేసేవు తుమ్మెదా
నీవాడ నొరులున్నారు తుమ్మెదా
వచ్చి పారిపోదోలవే తుమ్మెదా
వోటు తుమ్మెదలొచ్చి తుమ్మెదా, నీదు
తోటలోబడ్డాయి తుమ్మెదా-నీ
తోటలెల్ల చెడిపోయె తుమ్మెదా-ఇంక
తొందరగ మేల్కొనవె తుమ్మెదా
లేపవే మీవారి తుమ్మెదా-మత్తు
బాపవే మీవారి తుమ్మెదా
కాపుగాచుక తోట, కరవేసి పువ్వుల,
దాపుజేరి మధువు-గ్రోలి యానందించ
రావెరావే నల్లతుమ్మెదా
జగతిలో నీపేరు తుమ్మెదా-దాస్య
జాతిగా నెంచిరే తుమ్మెదా
జగతికంతకు మున్ను తుమ్మెదా-నీవు
చెప్పితివిజ్ఞానము తుమ్మెదా...రావెరావె.'

. . .

(మాకొద్దీ జమీందార్ల పొందు)
'ఎత్తంది మనగొంతువెంబా-దుష్టవాతిల
నెదిరించి నాశనము జేయండి...
అనే మెట్టులో'

మాకొద్దీ జమీందార్ల పొందు
మా
ప్రాణాలపైపొంది మానాల హరియించెమా।
పంటపోయినగాని-పన్నుల విడువక-
"రెంటు నూర్లు"ను వేసుకొరు
ఆ వెంట జప్తుచేసుకొరు
యీ వెంటను ఉసికొల్పుతారు
రైతునని ఓట్లడిగి తీసుక
రైతుకొంపలు గూల్పుపట్లను
నీతిగాదను జ్ఞానములోన లేన్
గోతికోపల ద్రోయకుండెదు
రైతుకే ఓటివ్వవలెనన్నా.
దాండొంకలులేని ఊళ్ళున్నా
మన పల్లెకొంపలు
దమ్మిడీకి పనికిరావన్నా
దాండొంకలు లేక ధాన్యపు
ధరలు దగ్గియు పంట పాడై
శిఖానుటకు శక్తి నా-
దారి రైతుకు తెన్నుజూపే
రైతుకే ఓటివ్వవలెనన్నా.
యిక గా
దంచెదె మమ్ములను-కాల్చిపారేస్తారు ॥మా॥
ఏడాది కేడాది-కెక్కువపన్నేసి
ఈ భూమి మాదేనంటారు
మమ్ము, కూలికి దున్నమంటారు
మమ్ము, వేధించి దోచుకుంటారు
వారి, దౌర్జన్యము చెప్ప
తొలగిపోవునా లేవ ॥మా॥
కలకాల మెండవరకు కష్టించి పండించ
కరవారు మాదుష్టగొట్టి
మాడు, కొంప తగ్గన మంటపెట్టి
మాడు, కండ్లలో దుమ్మెత్తికొట్టి
వారు, కళ్ళములో గింజైన
మళ్ళుకంచ జేస్తారు ॥మా॥

. . .

అనాడు రైతులపక్షంగానే శాసనసభకు ఎన్నిక కాగోరే జమీందార్లు రైతుల వద్ద ఓట్లు-పన్నులమాదిరే. ఎట్లా సమాయ చేసేవారో వర్ణిస్తున్నాడు నాయుడు ఈ చరణంలో; ఈ పద్ధతి కొనమోనాపుం ఇంకా తగ్గలేదేమోగదా!

వసుల దొడ్డికి గొడ్ల-పాడిజెడ్డెను గట్టి
ఓటివ్వ మని చంపుతారు
వేరు, మాట నోటికి రానీరు
దుష్ట కోటిని ఉసి కొల్పుతారు
మాడు, నోటికి సంకెళ్ళేస్తారు
కడకు
ఓటు దీసుకపోయి-చేటుమూడుస్తార ॥మా

. . .

చివరగా పరొక పాటలో కొన్ని పంక్తులు

ఏకుల మేకుల మని పమ్మడిగిన
ఏకులమని నను వివరమడిగితే
ఏమని చెప్పుదు లోకులకు
లోకులకు పలు గాకులకు
దుర్మార్గులకు ఈ దుష్టులకు

—అని దూదేకుల సిద్ధయ్య-పోతులూరి వీరబ్రహ్మంగారి శిష్యుడు పాడిన పాటగా చెప్పబడే దీని వర్ణ మెట్టును, పల్లవిని గూడా అనుసరించి రాయబడింది నాయుడుగారి యీ పాట లోకులను నిందించకుండానే పంచములైన "చేద్దీగాళ్ళు"తమ కులవు గొప్పదనాన్ని వివరిస్తున్నారిందులో

ఏకుల మేకుల మని మమ్మడిగిన
ఏమని చెప్పుదు లోకులకు
ఆకలి దప్పుల కనమానంబుల
కోర్చుచునుండెడి మాకులము ॥ఏకు॥
బ్రాహ్మ క్షత్రియ వైశ్య శూద్రులకు
ప్రాణము నంటిన మా కులము
ధర్మమార్గమున దప్పక నడుచుచు
ధన్యత నొందెడు మాకులము ॥ఏకు॥
కోటులు రాని కోటులు పోని
మాటను దప్పదు మా కులము
ఏటి నెల్లురల కెన్నటి రైతును
చేటును జెందదు మాకులము ॥ఏకు॥
దనాలరు చీ పొందని కసిన
అందరికాయుచిది మా కులము, చీ
రుందు పురంబుల కోరని చదివ
చెందదు కినియదు మాకులము॥ఏకు॥
ఎండకు వానకు జంకక పైరుల
పండించేడే మా కులము, ఆ
పండిన పంటల ప్రభు కర్పించి
పాలును గోరని దీకులము ॥ఏకు॥
బ్రాహ్మణ వీధుల రానీకుండిన
పాయదు తిట్టదు ఈ కులము, ఈ
పాపంబేమని తిరుగలికక తన
పాటిం బోవును ఈకులము ॥ఏకు॥
అష్టకష్టముల కేసియు తిండికి
కష్టపడేదే యీ కులము, ఆ
దృష్టము యీ తీరాయనటందును
నష్టమునెందదు యీకులము ॥ఏకు॥

అస్పృశ్యత దాదాపు నశించింది సమానత్వం ఇంతమింత చోటుచేసుకొంటున్నది. ఇట్టిమార్పు పోలేదనుకొండి, ప్రభుత్వం వాళ్ళకు ఎన్నోవిధాల సహాయం చేస్తున్నది. వెనుకబడ్డ కులాలవాళ్ళు 'ప్రభుత్వ బ్రాహ్మణులా' అన్నంత గా ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తున్నది రామానాయుడుగారి కలలు పండుతున్నరోజుల్లో మనమున్నాము. వారి ఆశయం నెరవేరి ఆత్మ శాంతించుగాక!

— —


## నెల్లూరుజిల్లా రైతుసోదరులకు శుభవార్త

# విజయవాడ ట్రాక్టరు కంపెని

విజయశ్రీ లాడ్జివద్ద

బృందావనం ఫోను నం. 267 నెల్లూరు.

హెడ్ ఆఫీసు : విజయవాడ,

ట్రాక్టరు సామానులలో 22 సంవత్సరముల మంచి అనుభవముకలిగి నెల్లూరుపట్టణములో అన్నిరకముల ట్రాక్టర్ల విడిభాగముల షాపు తెరచియున్నదని తెలుపుటకు సంతోషించుచున్నాము.

మావద్ద యీ క్రింది ట్రాక్టర్ల జిన్యూన్ సామానులు సరసమైన ధరలకు లభించును.

★ ఇంటర్నేషనల్ B-275 and 434 ★ ఫోర్డు - 3000 ★ బైలారస్ మరియు DT-14 & T-25 (రష్యా ట్రాక్టర్లు)
★ రుమేనియన్ - U - 500 ★ జెటారు - 2011

## ఎక్కువ సామానులు విజయవాడ ధరలకే లభించును

తాము ఒకసారి మా షాపుకు దయచేయ ప్రార్థన

డి. సుందరరావు : ప్రొప్రయిటరు


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press. 170, Thipparajuvari Street, Nellore (A. P.)